క్లుప్తంగా

పాఠశాలకు బీరువా అందజేత



అలంపూర్: పట్టణంలోని హరిజనవాడ జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలకు రిటైర్డ్ పీపీ గంగరాజు ప్రసాద్‌యాదవ్ తరఫున శ్రీనివాసులు, వెంకట్రామయ్యశెట్టి జీహెచ్ఎం అమరేందర్‌రెడ్డికి శనివారం అందజేశారు. గతంలోనూ పాఠశాలకు ఫ్యాన్, మైక్‌సెట్ అందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం దాతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వివేకానంద యూత్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన

ఉండవెల్లి: మండలంలోని బస్వాపురం గ్రామంలో సైబర్ మోసాలు, సీసీ కెమెరాల ఆవశ్యకతపై శనివారం ఎస్ఐ శేఖర్ అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ఆపద సమయంలో 100ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి



అయిజ: మండల కేంద్రంలోని ఎమ్మార్పీ కార్యాలయం వద్ద శనివారం వివిధ సంఘాల నాయకులు ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, వెంకట్రాముడు, విజయభాస్కర్‌రెడ్డి, పల్లయ్య, ప్రభాకర్, తాహేర్ పాల్గొన్నారు.

ఆవులు తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



అలంపూర్: ఆవులను తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు శాంతినగర్ ఎస్ఐ నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక రామాపురం చౌరస్తాలో వైన్ షాప్ వద్ద పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా బొలెరో వాహనం ఆపి తనిఖీ నిర్వహించగా ఐదు ఆవులు, లేగ దూడను పట్టుకున్నట్లు తెలిపారు. కర్నూలుకు చెందిన నదీమ్ పెబ్బేరు సంతలో ఆవులను కొనుగోలు చేసి అయిజకు చెందిన బ్రోకర్ ద్వారా ఆదివారం నందికొట్కూరుకు తరలించనున్నట్లు తెలిపారు. ఆవులను హింసించుకుంటూ తరలిస్తున్న నేపథ్యంలో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

'యాదవులకు సముచిత స్థానం కల్పించాలి'

అలంపూర్: ఈ నెల 23 సోమవారం తలపెట్టిన చలో గాంధీభవన్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యాదవ సంఘం జాతీయ కార్యదర్శి కొంకల అమర్‌యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. యాదవులకు కాంగ్రెస్ పార్టీ అన్ని పదవుల్లో అన్యాయం చేసిందని, యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్నారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటుకు రూ.5 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలన్నారు. జనాభా దామాషా ప్రకారం యాదవులకు రావాల్సిన స్థానాలను కేటాయించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు యాదవులకు ఇవ్వాలన్న డిమాండ్లతో గాంధీభవన్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

గద్వాల: ఆవాజ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు పట్టణంలో జూలై 13, 14న నిర్వహిస్తున్నట్లు కమిటీ జిల్లా నాయకుడు అతికూర్ రహమాన్ తెలిపారు. శనివారం నల్లకుంటలోని షాదీఖానాలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరక్షరాస్యత, నిరుద్యోగం వంటి ప్రజాస్వామ్యం వంటి సమస్యలపై సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో జబ్బార్, రహమతుల్లా, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, ఇక్బాల్‌పాష తదితరులు పాల్గొన్నారు.





అలంపూర్‌లో కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో యోగా వేడుకలు



అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో యోగా ప్రాముఖ్యత వివరిస్తున్న కరస్పాండెంట్ రవిప్రకాష్



మానవపాడులో యోగా చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



అయిజలో యోగా చేస్తున్న బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

యోగా సాధనతో ఒత్తిడి దూరం



పారుచర్లలో మహిళా సంఘాల సభ్యులతో కలిసి యోగాసనాలు వేస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు



ధరూరులో యోగాసనాలు వేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

సాక్షి నెట్‌వర్క్: యోగా సాధనతో ఒత్తిడి దూరమవుతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో యోగాసనాలు వేశారు. ప్రాణాయామం, వివిధ రకాల ఆసనాలు వేసి యోగా ప్రాముఖ్యత గురించి యోగా గురువులు వివరించారు. నిత్య జీవితంలో యోగా భాగం కావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగాగరావు, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్ విజయ్‌కుమార్ డీఈఓ అబ్దుల్ ఘని, ఎంపీడీఓ ఖాజా మొయినుద్దీన్, ఎంఈఓ శివప్రసాద్, ఎంఈఓ రవీంద్రబాబు, ఎంఈఓ అశోక్‌కుమార్, ఎంఈఓ వెంకటేశ్వర్లు జీహెచ్ఎం ప్రతాప్‌రెడ్డి, జీహెచ్ఎం నరసింహ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాదులు నారాయణరెడ్డి, మాంటిస్సోరి పాఠశాల డైరెక్టర్ కేఎస్‌వీ రవిప్రకాష్, మార్గ సంస్థ స్వామీజీ ఆచార్య ప్రణదీశానంద అవధూత, యూనాని వైద్యురాలు ముబీనా తబసమ్, బీజేపీ నాయకుడు జగదీష్‌రెడ్డి తదితర నాయకులు, అధికారులు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



అమరవాయిలో యోగా సాధన చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



ఇటిక్యాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



రాజోళి పీహెచ్‌సీలో యోగా చేస్తున్న వైద్య సిబ్బంది



ధర్మవరంలో చిన్నారులతో కలిసి యోగా చేస్తున్న బీజేపీ నాయకులు



ఇటిక్యాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



ఉండవెల్లిలోని పాఠశాలలో..



ఉత్తనూరులో యోగా చేస్తున్న విద్యార్థులు



రేవులపల్లి ఉన్నత పాఠశాలలో..

ఆయిల్‌పాం సాగుతో అనేక లాభాలు

అయిజ: ఆయిల్‌పాం సాగుతో అనేక లాభాలు పొందవచ్చని హార్టికల్చర్ జిల్లా అధికారి ఎంఏ అక్బర్ అన్నారు. మెగా ఆయిల్‌పాం ప్లాంటేషన్‌లో భాగంగా శనివారం మండలంలోని మేడికొండ శివారులో రైతు చాంద్‌బాషా పొలంలో అధికారులు, రైతులతో కలిసి ఆయిల్‌పాం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయిల్‌పాం సాగులో అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. చీడపీడలు, తెగుళ్ల బెడద తక్కువగా ఉంటుందన్నారు. ఆయిల్‌పాం సాగుకు ప్రభుత్వం సబ్సిడీ కల్పించి ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియానాయక్, ఉద్యానవన శాఖ అధికారులు మహేష్, రాజశేఖర్, టీజీ ఆయిల్‌ఫెడ్ ఏరియా అధికారి యుగంధర్, రైతులు పాల్గొన్నారు.



ఆయిల్‌పాం మొక్కలు నాటుతున్న అధికారులు

మార్కెట్ యార్డు మంజూరు చేయాలి

అలంపూర్: నియోజకవర్గానికి మార్కెట్ యార్డు మంజూరు చేయాలని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. హైదరాబాద్‌లో వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ కోదండ రెడ్డిని జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాసులు, వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దిలేటి, యువరాజుతో కలిసి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించారు. అనంతరం నకిలీ పత్తి విత్తనాలు, విత్తన శుద్ధి సమస్యల పరిష్కారం అంశాలపై చర్చించారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ యార్డు సరిపోవడం లేదని, అయిజ మున్సిపాలిటీలో మార్కెట్ యార్డు ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.



కార్పొరేషన్ చైర్మన్‌తో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, తదితరులు

ఉన్నత విద్యలో రాణించాలి



సుల్తానాపురంలో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న అధికారులు

అలంపూర్: విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలని ఎంఈఓ అశోక్‌కుమార్ అన్నారు. మండలం సుల్తానాపురం గ్రామంలో గ్రామానికి చెందిన దాత వెంకటస్వామి తల్లి రోశమ్మ జ్ఞాపకార్థం శనివారం బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన వెంకటస్వామి ఇదే పాఠశాలల్లో విద్యను అభ్యసించినట్లు తెలిపారు. అనంతరం సుల్తానాపురం, ర్యాలంపాడు, జిల్లెలపాడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎంపీడీఓ పద్మావతి, ఎంఈఓ అశోక్‌కుమార్‌లతో కలిసి స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, పెన్నులు, కంబాక్సులు అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. చదువుకున్న పాఠశాల మీద అభిమానంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని భవిష్యత్‌లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఐఎస్ సబ్ ఇన్‌స్పెక్టర్ సుభాష్, హరిక, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాసులు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రాముడు, ఉపాధ్యాయులు మరియమ్మ, జోష్న, వినయ్ కళ్యాణ్, రాజ్‌కుమార్, రమణారెడ్డి, మధుసూదన్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఎర్రవల్లి: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా సంక్షేమ అధికారిని సునంద అన్నారు. శనివారం మండల పరిధిలోని కొండేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేకత వారోత్సవాల సందర్భంగా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. పొగాకు, గంజాయి, హెరాయిన్, కొకైన్, అల్ప్రాజోమ్ వంటి మత్తు పదార్థాల బారిన పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలు వాడినా లేదా రవాణా చేసినా 100, 14446, 1908కు సమాచారం ఇవ్వాలన్నారు. సామాజిక మాధ్యమాలు, సామాజిక బాధ్యత ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసి గంజాయి రహిత జిల్లాగా మార్చేంకుదు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ అమీర్‌పాష, ఎస్ఐ వెంకటేష్, కమ్యూనికేటర్ కృష్ణయ్య, చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ దస్తగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి సునంద

రైతుభరోసా నిధులు జమ

అలంపూర్: రైతుల బ్యాంక్ ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ అయినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి నాగార్జునరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలంపూర్ మండలంలో 10,349 మంది రైతుల ఖాతాల్లో రూ.16,21,37,593 జమ కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 9,027 మంది రైతులు ఖాతాల్లో రూ.11,90,09,406 జమ చేసినట్లు పేర్కొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎంపిక



అయిజ: మండలంలోని వెంకటాపురంలో శనివారం ఎమ్మెస్పీ జిల్లా కన్వీనర్, మండల కమిటీల ఇన్‌చార్జ్ రాజు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని నియమించారు. అనంతరం ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు భీమన్న, జిల్లా నాయకుడు మధు, మండల నాయకుడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నమూనాపై అవగాహన



మానవపాడు: మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇంటి నమూనాపై డీఈఈ నరేందర్ శనివారం అవగాహన కల్పించారు. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని కార్యదర్శులకు సూచించారు. ప్రతి గ్రామంలో కార్యదర్శుల పర్యవేక్షణ ఉండాలన్నారు. కార్యక్రమంలో పరమేష్‌నాయుడు, మాలిక్‌బాషా, శ్రీను, శేఖర్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

'చదువు పేరుతో దోచుకుంటున్నారు'

రాజోళి: ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు చదువు పేరుతో పేదలను దోచుకుంటున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి రూ.5000 నుంచి రూ.15 వేల వరకు వసూలు చేసి పుస్తకాలను విక్రయిస్తున్నారన్నారు. జిల్లా కేంద్రంలో విచ్చల విడిగా ఫీజుల వసూలు చేస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. యూనిఫాం, పుస్తకాల పేరుతో తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేటు పాఠశాలల దోపిడీని అరికట్టాలని కోరారు.

ప్రైవేటు పాఠశాలల దోపిడీని అరికట్టాలి

గద్వాల: ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శనివారం డీఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. మౌలిక వసతుల లేమితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగేష్, విజయ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమిపూజ



శివనంపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోస్తున్న అధికారులు



ఉండవెల్లిలో భూమి పూజ చేస్తున్న నాయకులు

ఉండవెల్లి/ఇటిక్యాల/మానవపాడు/ఎర్రవల్లి : ఉండవెల్లి మండలంలోని శేరుపల్లే గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజను మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డెప్ప చేవారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుపతన్న, ఏఈ రతన్ నాయక్ గోపాల్, నాగరాజు, మద్దిలేటి, వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

➪ ఇటిక్యాల మండల పరిధిలోని శివనంపల్లిలో ఇందిరమ్మ మోడల్ గృహానికి హౌసింగ్ శాఖ ఏఈ ప్రియాంక ముగ్గు పోసి భూమిపూజ చేశారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 5 లక్షలు నాలుగు విడతల్లో చెల్లిస్తుందన్నారు. మార్చి నాటికి బేస్‌మెంట్ పూర్తి చేసిన లబ్ధిదారులకు మొదటి విడత రూ.లక్ష మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సొంత స్థలం ఉన్న వారి నిర్మాణాలకు ముగ్గుపోసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అజార్ మొహియుద్దీన్, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

➪ పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని డీసీసీ జనరల్ సెక్రటరీ మహ్మద్ సిరాజ్ అహ్మద్ అన్నారు. మానవపాడు మండలంలోని అమరవాయి గ్రామంలో శనివారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షలు 4 విడతల్లో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

➪ ఎర్రవల్లి మండల పరిధిలోని పుటాన్‌దొడ్డిలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ప్రియాంక, కార్యదర్శి వెంకటేశ్వర్లు, కృష్ణ, ఈదన్న, రామన్న, గోపాల్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ మిస్టరీ వీడేనా?

• సర్వేయర్ అదృశ్యంపై కేసు నమోదు

గద్వాల క్రైం: జిల్లా కేంద్రానికి చెందిన ఓ ప్రైవేటు సర్వేయర్ తేజేశ్వర్ మిస్సింగ్ వ్యవహారం పట్టణంలో హాట్‌టాపిక్‌గా మారింది. అయిదు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిన తేజేశ్వర్ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పట్టణ పోలీసులను ఆశ్రయించి తమ కుమారుడుని జాడను గుర్తించి అప్పగించాల్సిందిగా వేడుకుంటున్నారు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు.. గద్వాల పట్టణానికి చెందిన తేజేశ్వర్‌ను ఈ నెల 17న గుర్తు తెలియని వ్యక్తులు కలసి జిల్లాలో ఎక్కడైన సాగుకు అవసరమైయ్యే భూమి ఉంటే చూయించండి అందుకు తగిన ఫలితం ఇస్తామని ఆశ్రయించినట్లు తెలిపారు. అందుల్లో భాగంగానే వారితో కారులో బయటకు వెళ్లినట్లు తెలిపారు. తేజేశ్వర్ ఆచూకీ తెలియకపోవడంతో ఈ నెల 18న పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కుటంబ సభ్యులు పేర్కొన్నారు. నెల క్రితం తేజేశ్వర్ కర్నూలుకు చెందిన ఓ యువతిని ప్రేమ వివాహం చేసుకున్నట్లు సమాచారం.



తేజేశ్వర్(ఫైల్)

ముమ్మరంగా గాలింపు

కేసు నమోదు చేసుకున్న పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేయగా గద్వాల నుంచి కర్నూలు జిల్లా నన్నూర్ చెక్‌పోస్టు నుంచి తెలంగాణలోని వనపర్తి వరకు గుర్తు తెలియని కారులో ప్రయాణం చేసినట్లు గుర్తించారు. ఈ విషయపై గద్వాల సీఐ శ్రీనును శనివారం సాక్షి వివరణ కోరగా.. తేజేశ్వర్ అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు ప్రత్యేక బృందంచే గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను గుర్తించింది వాస్తవమేనని పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని పేర్కొన్నారు.

ఆదిశిలా క్షేత్రంలో పూజలు

మల్దకల్: ఆదిశిలా క్షేత్రం స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామికి అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సద్దలోనిపల్లి కృష్ణ స్వామి, కుర్తిరావులచెర్వు గట్టు తిమ్మప్పస్వామి ఆలయాల్లో పూజలు చేశారు.